# గోష్టారింటోపెళ్లి

శ్రీ కె. జగన్మోహన్

"యేం జనం! యేం జనం !!" అంటా ముక్కుమీన యేలేసుకుంది మంగి యేటా యిస్రతమని మంగాయి గుడిసెలోంచి సేటికి తలెట్టి సూశాడు

"యెంత మందొత్తే యేమే యెంకట సుబ్బయ్య గోరికో లెక్కా జమా! యిట్టాటియే వాల్లునా యేకబిగువున సేత్తాడాయన"

"మొన్న మానానికి మొన్న మనూర్లో జరిగిందానికి ఆయనగోరుంసమట్టి సరిపోయింది కాని అరెరెరె ఇంకేమన్నా వుండదా?

"అద్సరేగాని మంగా అరింటికాడ యివాగం యెప్పడేటి? యెల్దారా మరి?

"తెలేటి - ఓయబ్బోబ్బో బెమ్మాండంగా పందిరేయించి అందరికీ ముద్దే యిప్పాలైడంట - పొప్పు ముద్ద లేపే!

యెంకటసుబ్బియ్ గోరంటే పెద మోతుబరిరైతు ఆయన మాట కాదనేవాడెవుడూ లేడంటే తెలుత్తది ఆయనస్వత్తా బంగమీసం మెలేస చేత్తో కోలబుక్రరుచ్చుకుని, నోట్లో సుట్టెలిగిచ్చి, తలగుడ్డసుట్టి కిర్రుచెప్పలు అవజాన మోగుతావుంటే పూరిమీనకొత్తే ఆయన సుట్టూ జనమే సరకారోళ్ళలోగూడ సానా పలుకుబడుం దారికి అదే కాకపోతే మొన్నమానానికి మొన్న పరాబవం తప్పేదిగాదు తెల్లారేతలకల్లా నాలు గొందలు మిలిట్రోళ్లు సుట్టేశారూరుని గొడ్డును తోలినట్టు వూల్లో పెద మనుసుల్ని గూడ లెక్కసేయక డాతోలుతావుంటే యదవనాయాళ్ళ యెంకట సుబ్బియ్‌గోరికి మండి ఒక్కగీత కాయితకంమీన గీసి కురిసీలో కూకుంగాయన కిత్తే తెల్లమొగమేసి గుక్క తిప్పకోలేక అల్లనాపర్ని వూరు కోమన్నాడు పెదపురుగు లాదిలినట్టొదిలిపోయారు ఆయన కడుపు సల్లగుండ!

పూలపల్లకీ, బాండు, సనాయి, బోగపోళ్లు యేహా ఒకటేంటి సమత్తముండాలి సూడ ముచ్చటగా వుండది పిల్ల పూలపల్లకీలో పెల్లికూతురు సుక్కలా మెరుత్తావుండాది మూడు పొద్దులపెళ్లి అయిపోయె!


మంగి, మంగాయ బుట్ట లుచ్చుకుని పప్పుముద్ద కెల్లారు పెల్లోరు భోం చేత్తావుండారు యేయ్ పప్పూ, చారుపప్పూ ఓసి పులుసెదీ! యీవజాన నివరకంటా సానా వుసారుగానే జరిగింది సానాసేపుండాక యెంకట సుబ్బియగోరు కూసింత వుసులుబోటు సూసుకునొచ్చి "యేమిరా మంగా! రేప్పొద్దుటజాము నను వుమోళీ యేయాలి" అన్నాడు మంగాయికి సంబరమేసి అన్నాడుగదా - "అదెంత లెగుండి సాటింపే యిచ్చండి"

మంగేపు కన్నుగీటాడు కోరమీసం నంచుంది

*  *  *  *

మంగడంటే సానావూళ్లు పేరు మోగిపోయాడు ఆ పక్కాల మంగడలో నాగసారం వాయిచ్చి నాగబాముని ఆడిచ్చే మొనగాడే లేడు కట్టుకట్టాడంటే అవజాన మూడుగంటలయినా వుండాలింందే అంత నిబ్బరముండది గాబట్టే మంగాయి మొన్న పట్టిన కోడెతాసుకి కోరలు తీయలా 'రేప్పొద్దుటజామున మంగాయ నాగ

(22-వ పేజీ మూడండి)



అంగుళో మనలోమాట, ఇవి చాటుగా తీసుకొచ్చానుసుమా రుచి చూడు ఇటువంటివి తెచ్చుకోకుండా మీ ప్రభుత్వం నిషేధించింది మనకి నానా హక్కు ఇచ్చి చంపకుండా ఇటువంటి హవానాచుట్టలు దిగుమతిచేసుకోనిమ్మని మీ మంత్రికి చెప్పు"

"ఛీ! అటువంటి పనెప్పుడూ చెయ్యనివ్వను అదీకాక మాది ఆంతరంగిక వ్యవహారాలశాఖ. నీ చుట్టలు ఆర్థికమంత్రిగారి చేతిలో ఉన్నాయి కాని నిన్ను చూస్తే ముచ్చటగా ఉందోయి ఏ పనీ లేదు ఎప్పుడూ తీరికే"

"మహా రాజకీయవేత్తవి నువ్వేం చేస్తావు అస్తమానం? అయినా నీ కేం! ఒక మంత్రిగారికి ఆంతరంగిక కార్యదర్శివి నువ్వు యూరప్ ఖండమంతా తిరిగే గూఢచారులూ, రాజకీయవేత్తలూ, పారిస్ కుట్రలూ అన్నీ నీకు తెలుసు మహారాజుల్ని కాపాడతావు మహారాణుల్ని చూస్తావు పార్టీలలో చేరతావు ఎన్నికలు నిర్వహిస్తావు నెపోలియన్ కత్తులూ, విజయాలూ ఎందుకు పనికొస్తాయి నీ కలం, తంతివార్తలముందు? ఏడాదికి మిగతా ఆదాయం కాక పాతిక వేలు జీతం వస్తుంది చక్కని గుర్రం ఉంది నీకు క్లబ్బులు, నాటకాలు, విందులు అన్నీ చూస్తావు నీకు కాలక్షేపానికలోటేమిటి? నేను చెయ్యగలిగేది ఒక్కటే ఒక కొత్త వ్యక్తితో పరిచయం చెయ్యగలను అదుగో బోశాంప్ వస్తున్నాడు ఇంకేం? పత్రికల్నిగురించీ వార్తల్ని గురించీ మీ రిద్దరూ తెగవాదించుకోవచ్చు"

డ్రిబే నిరసనపూర్వకంగా అన్నాడు "ఆల్బర్ట్! నేను పత్రికలు చదువుతాననుకున్నావా?"

బోశాంప్ వచ్చాడు ఆల్బర్ట్ అతన్ని ఆహ్వానించి "ఇదుగో డ్రిబే ఏమంటున్నాడో విన్నావా? నీ పత్రికలు చదవకుండానే నిన్ను నిరసిస్తున్నాడు"

"అందులో తప్పేం లేదు" అన్నాడు బోశాంప్ "అత నేం చేస్తున్నాడో నాకు నిజంగా తెలియకపోయినా, అతని చర్యల్ని ఘాటుగా విమర్శిస్తాను ఏమిటోయ్ విశేషాలు కెప్టెన్?"

డ్రిబే చిరునవ్వు నవ్వాడు!! "అయితే అది అప్పుడే తెలిసిపోయిందన్నమాట! ఏమనుకుంటున్నారోయ్ అందరూ?"

"ఏమనుకుంటారు? బాగానే ఉందనుకుంటారు కొందరు కుట్రలు పన్నారంటే, మరి కొందరు డబ్బు దోచుకున్నారన్నమాటే! అంతేగా"

"అందులో తప్పేముంది? వెళ్ళిపోకు విందు జరుగుతోంది ఉండు నీ తెలివితేటలకి నువ్వు నాలుగైదేళ్ళలో లక్షాధికారివి కావాలి"

"ఆగాగు, తొందరపడకూడదు పట్టుమని ఆరు మాసాలు నిలిచిన ఒక్క మంత్రిని చూపించు ఆల్బర్ట్ నేను త్వరగా వెళ్ళాలి విందు కింకా ఎంత ఆలస్యముంది?"

"ఇద్దరికోసం కనిపెట్టుకున్నాను వాళ్లు రాగానే ఉపక్రమించవచ్చు" ★

## గొప్పోరింట్లో పెళ్లి

(16 వ పేజీ తరువాయి)

సారముండది గాబట్టి పోటీ సేసేవోళ్లు, సూట్టానికి రావొచ్చు హో?"

మద్దానానికల్లా పాటింపు వూరూరా రెళ్లింది మరుసనాడు పొద్దుటజాంకి ఎక్కడెక్కడోళ్లు సేరా రావూరు బలే సందడిగా వుండదా పూట సిన్నోళ్లు, ముసిలోళ్లు సానా సానా దూరాన్నుంచొచ్చారు. వూరిమద్దెన పెద్ద మెల్లాలో జనం కొగడ్డారు

కూసేపట్లోకి బరిలోకి దిగాడు మంగాయ సంక సారకాయబుర్ర, సెత్తిన నాగుబాము బుట్ట, జనమంతా నిస్సెబ్దంగా వుండారు యిసికేత్తే రాలేట్టులేదు

బుట్టలోంచి తీసిండు కోడెతాచుని దణ్ణమెట్టి బుర్రందిపుచ్చుకున్నాడు నోటికి. యీలలు, తప్పెట్లు కొట్టారు బలే సంబరంగ వుండది

పెబిలీగ్గా ఇంత తెగిచ్చి నోడా సుట్టుపక్క లెవడూ లేడు వూత్తున్నాడు నాగరాజు తిరుగుతున్నాడు ముప్పయ్ నిమిసాలయింది అదేపనిగా మంగాయ సౌరం అందుకుంటే తోకమీన సుంచోని కోడెతాసు పడగిప్పి ఆడతా వుండది యెదురెండకు యెండిలా మెరిసిపోతా వుండది

ఇంతలోకే సిసింద్రీలాగా ఒకడు కట్టుయిప్పేసాడు అది తెలవక మంగాయి తిప్పలగుతుండాడు అట్టిటు సూసి తెలవగానే సిరునవ్వు నవ్వుతుండాడు మంగాయ తిరగా కట్టు కట్టేసేశాడు జనమంతా ఆడెంక అదేపనిగా సూసి "అంత పెయోజికుడివేరా? ఆడ్ని యెదిరిచ్చి నిలుత్తావా?" అన్నారు జనం

మళ్లీ కట్టూడతీసేతలికి మంగాయ రోసంతో కోరమీసం మెలేశాడు శివమెత్తినట్టుండాది మంగికి బయం, బయంగా వుండది యిడవకుండా గుక్కట్టేసాడు మంగాయ మాటెనకోడి, సోదానం తప్పింది యెట్ట తిప్పితే అట్ట తిరిగే నాగు యిద్యాల సెయితప్పిపోయింది సెమటలు కారతా వుండయి తుడుసుకునే యవదానంకూడ లేదు కళ్ళెర్రబడుతుండయి

తిరిగి తిరిగి సున్నటి నాగు కాటందుకుండాడు సెయ్యాటేసి మళ్లీ మొదలేసాడు లాబం లేకపోయింది సుర్రున జనంలో దూరపోయేతల్కి పట్టేసిండు మెడ భూమి తిరుగుతుండట్టుగా వుండదాడికి కళ్లు తిరిగి ఆడే భూమిమీన ఒరిగాడు మంగాయ ★

మార్క్‌ట్వేన్ వద్దకు వచ్చిన ఒక స్నేహితుడు ఆయనవద్ద చాలా పుస్తకాలుండి కూడా బీరువాలు లేకపోవటానికి ఆశ్చర్యపడగా—

మార్క్‌ట్వేన్: "అవును, అవును. కాని మిత్రులను బీరువాలు అరువిమ్మని అడగటం చాలా కష్టం.